**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-28-12, CPI(M) State Committee Office
Yamalavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ ప్రసారార్థం:

విజయవాడ,
**తేది : 01 ఏప్రిల్, 2021.**

**ఎన్.ఐ.ఎ. దాడులకు ఖండన**

ఉభయ తెలుగు రాష్ట్రాల్లో పౌరహక్కుల సంఘాలు, ప్రజాసంఘాల నాయకుల ఇళ్ళపైన జాతీయ భద్రతా సంస్థ (ఎన్.ఐ.ఎ.) దాడులు చేయడాన్ని సిపిఐ(యం) రాష్ట్ర కమిటీ తీవ్రంగా ఖండిస్తున్నది. తక్షణమే దాడులను నిలిపివేయవలసిందిగా సిపిఐ(యం) డిమాండ్ చేస్తున్నది.

కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలను, నిరంకుశ పద్ధతులను ప్రశ్నిస్తున్న వారిని అణగదొక్కేందుకు కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగ వ్యవస్థను వినియోగించి దాడులను చేస్తున్నది. అందులో భాగమే ఉభయ తెలుగు రాష్ట్రాలతో సహా దేశంలో వివిధ ప్రాంతాల్లో ఎన్.ఐ.ఎ. నిర్వహిస్తున్న దాడులు, అరెస్టులు. రాష్ట్ర ప్రభుత్వంతో నిమిత్తం లేకుండా నేరుగా కేంద్ర దర్యాప్తు సంస్థలు దాడులు చేయడం ఫెడరల్ స్ఫూర్తికి విరుద్ధం.

పార్టీలు, ప్రజాతంత్రవాదులు, మేధావులు అందరూ ముక్తకంఠంతో కేంద్ర ప్రభుత్వ నిరంకుశ చర్యలను ఖండించవలసిందిగా సిపిఐ(యం) విజ్ఞప్తి చేస్తున్నది.

**(పెనుమల్లి మధు)**
రాష్ట్ర కార్యదర్శి